జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 18 | ఏప్రిల్, 2025 | పేజీలు 5



# పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి

**ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్ళీ అధికారంలోకి వస్తుంది**

**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశం లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ గారు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్ళు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు

-మిగతా 4లో

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**

**భూ భారతి చట్టంతో భూసమస్యలు వేగంగా పరిష్కారం**

**నేలకొండపల్లి మండలం నాచేపల్లిలో రెవెన్యూ సదస్సు ప్రారంభించిన ఇంచార్జ్ కలెక్టర్**



**నేలకొండపల్లి, (ప్రజా జ్యోతి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం నాచేపల్లి రైతు వేదికలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావియ్యకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులను మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్,

-మిగతా 2లో

# నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి



**జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ముదిగొండ ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్**

3 లో

# పాలేరు కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే..!

**తిరుమలాయపాలెం, ఏప్రిల్, 17, ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు

-మిగతా 4లో



## మహిళ, శిశు సంక్షేమమే ఐసిడిఎస్ లక్ష్యం

### ఐసిడిఎస్ ఏసిడిపిఓ రత్తమ్మ



**సత్తుపల్లి, ఏప్రియల్ 17 (ప్రజా జ్యోతి):** మహిళా,శిశు సంక్షేమమే ఐసిడిఎస్ లక్ష్యం అని ఏ సి డి పి ఓ రత్తమ్మ అన్నారు. కల్లూరు మండల పరిధిలోని లోకవరం ఒకటి,మూడు అంగన్వాడి కేంద్రాల్లో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో రత్తమ్మ మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా ప్రతి నెల కొలతలు తీసుకుని అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షిస్తుంటారని అన్నారు. ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను సామ్, మామ్ పిల్లలుగా గుర్తించి వారికి అదనపు పోషక విలువలు కలిగిన బాలామృతం ప్లస్‌ను అందిస్తామన్నారు. సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన వ్యాధి నిరోధక టీకాలు,పోషక ఆహారం గురించి వివరించారు. అనంతరం సామూహిక అక్షర అభ్యాసాలు,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు శ్రీలక్ష్మి, రుక్మిణి, ఆయా రేఖ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి )

ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 113 దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు, రశీదులు అందజేశారు. రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఏ ఏ సమస్యలు ఎక్కువగా వస్తున్నవి అడిగి తెలుసు కున్నారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సమస్య పరిష్కారంపై భరోసా కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం పై అవగాహన సదస్సు

**పెనుబల్లి, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం ప్రజానీకానికి భూ భారతి చట్టం పై అవగాహన కల్పించుటకు ఈ నెల 29 న మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పెనుబల్లి గ్రామంలోని కొత్తగూడెం రోడ్ నందు ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు నిర్వహించబడునని పెనుబల్లి మండల తాసిల్దార్ తెలిపారు. 04.01.2025 న భూభారతి రికార్డ్ ఆఫ్ రైట్స్ (భూమి హక్కుల చట్టం – 2025) చట్టంను ఏర్పాటు చేసి, 14.04.2025 న భూభారతి రికార్డ్ ఆఫ్ రైట్స్ - 2025 చట్టంనకు రూల్స్ ను రాష్ట్రప్రభుత్వం వెలువరించింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, ఇట్టి భూభారతి రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం 2025 గురించి రాష్ట్ర ప్రజానీకానికి విస్తృతమైన అవగాహన కల్పించుటకు కార్యక్రమము చేపట్టిందని, అందులో భాగంగా పెనుబల్లి మండలం ప్రజానీకానికి భూ భారతి చట్టంపై అవగాహన కల్పించుటకు ఖమ్మం జిల్లా కలెక్టర్ చే ఈ నెల 29 మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు భూభారతి చట్టం - 2025 పై అవగాహన సదస్సు నిర్వహించుటకు షెడ్యూల్ విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# హీమోఫిలియా జన్యుపర రక్తస్రావ రుగ్మత

### జిల్లా మాస్ మీడియా అధికారి సుబ్రహ్మణ్యం




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గురువారం యూ.పి.హెచ్.సి. మామిళ్లగూడెం లో ఏర్పాటు చేసిన ప్రపంచ హీమోఫిలియా దినం సందర్భంగా సుబ్రహ్మణ్యం, మాస్ మీడియా అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 17 నాడు ప్రపంచ హీమోఫీలియా దినంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో పాటు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. హీమోఫిలియా అనేది వంశపారంపర్య జన్యు రక్తస్రావ రుగ్మత.ఇది రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. గాయం అయినప్పుడు, హిమోఫిలియా లేని వారితో పోల్చితే హీమోఫిలియా ఉన్న వ్యక్తులు ఎక్కువగా రక్తస్రావం అవుతుంటారు. ఈ వ్యాధి పురుషులతో పాటు స్త్రీలకు కూడా రావచ్చు. దెబ్బతాకినప్పుడు రక్తం నెమ్మదిగా గడ్డకట్టడం గుర్తిస్తే, డాక్టర్ ని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ప్రపంచ హీమోఫిలియా దినోత్సవాన్ని 1989లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హీమోఫిలియా స్థాపకుడు ఫ్రాంక్ ష్నాబెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 17న ప్రతి సంవత్సరం ప్రపంచమంతటా జరుపుతున్నారు. మొదట్లో ఈ రుగ్మతను 'అబుల్కాసిస్' అని పిలిచేవారు. అప్పట్లో ఈ వ్యాధిని ఐరోపా రాజకుటుంబాలలోని పురుషులలో గుర్తించారు. 1803లో ఫిలడెల్ఫియాకు చెందిన డాక్టర్ జాన్ కాన్రాడ్ ఒట్టో ఈ రకమైన రుగ్మత కలిగిన వారిని గుర్తించి వారిని 'బ్లీడర్స్'అని నామకరణం చేసి, అధ్యయనం చేయడం ప్రారంభించాడు. హీమోఫిలియా జన్యుపరమైన రుగ్మతను హీమోఫిలియా ఏ, బి,సి, గా 3 రకాలుగా వర్గీకరించారు. హిమోఫిలియా తల్లిదండ్రుల ద్వారా పిల్లలకు సంభవిస్తుంది. హీమోఫిలియా రుగ్మతతో బాధపడుతున్న రోగులకు రక్తంలో ప్రోటీన్ ఉండదు. దీనిని గడ్డకట్టే కారకం అని కూడా అంటారు. ఈ ప్రొటీన్ ప్లేట్లెట్స్తో కలిసి గాయపడిన ప్రదేశంలో రక్తస్రావం ఆపడానికి పనిచేస్తుంది. గాయం తర్వాత వ్యక్తికి ఎక్కువ కాలం రక్తస్రావం అవుతుంది మరియు అంతర్గత రక్తస్రావానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. రక్తస్రావం ఎక్కువగా ఉంటే అది ప్రాణాంతకం కావచ్చు. అందువల్ల, ప్రపంచ హీమోఫిలియా దినోత్సవం సందర్భంగా రక్తస్రావం – రుగ్మతల గురించి హిమోఫిలిక్ పేషంట్లకు, ప్రజలకు అవగాహన కల్పిస్తు రోగులకు సరైన చికిత్స మరియు సంరక్షణను అందించడానికి అవగాహన కల్పిస్తున్నామని సుబ్రహ్మణ్యం, జిల్లా మాస్ మీడియా అధికారి తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. కృష్ణ చైతన్య, హెల్త్ ఎడుకేటర్ అన్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం ' హీమోఫీలియా ర్యాలీ ' ని నిర్వహించారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్... 15 కేసులు నమోదు

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు ఏడు రోజుల్లో 15 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడటంతో పాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తనిఖీలు మరింత ముమ్మరం చేశామని తెలిపారు. మైనర్లు బైకులు,ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగా, కార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు. పాఠశాలలకు సెలవుల సమయంలో తల్లిదండ్రులు వారి పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని, వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల పై ప్రమాదాలు చేసి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ.. పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# వీరన్న స్వామి చరిత్ర విస్తృతంగా ప్రచారం చేయాలి

### 25,26,27 నుంచి జాతర ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** మండలం లోని మోటాపురం శ్రీ వీరన్న స్వామి జాతర ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు దేవాలయం చైర్మన్. చావా కోటయ్య పేర్కొన్నారు. గురువారం దేవాలయం వద్ద జాతర ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదే విధంగా జాతర ప్రచార కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎంతో చరిత్ర కలిగిన వీరన్న స్వామి జాతర ను విస్తృతంగా ప్రచారం చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల 25 నుంచి 27 వరకు జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జాతర విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, పుల్లయ్య, కృష్ణమూర్తి, చావా కిరణ్కుమార్, బాగం మురళీ, బెల్లం వాసు, రామారావు, ఇంటూరి అశోక్, వీరశేఖర్రావు, మందుల లక్ష్మయ్య, చావా కృష్ణమూర్తి, చావా హరి, బీ.వెంకటేశ్వర్లు, రాజేష్, సంబూరి నారాయణ, పెద్దినేని నాగేశ్వరరావు, చంటి, నామవరపు శివ, చావా ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి

## డ్రోన్-ఉపాధి అవకాశాలపై వర్క్ షాప్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గిగ్ ఎంప్లాయ్ మెంట్ కాలంలో మారుతున్న సాంకేతికతలో భాగంగా డ్రోన్స్ వినియోగం అన్నిరంగాల్లో విస్తరిస్తున్న పరిస్థితుల్లో,ఆ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి అన్నారు.ఐ.క్యూ.ఏ.సి విభాగం ఆధ్వర్యంలో "డ్రోన్ -డ్రోన్స్ పైలటింగ్ రంగం -ఉపాధిఅవకాశాలు",అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. రిమోట్ పైలట్,ఐవాఆగ్రో ఇన్నోవేటివ్స్ డైరెక్టర్ ఎం.సాయికిరణ్ రిసోర్స్ పర్సన్గా విద్యార్థులకు డ్రోన్ల వినియోగం,పైలటింగ్ రంగంలో ఉపాధి అవకాశాల తీరు తెన్నుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మనిషి ప్రవేశించిన ప్రాంతాల్లోకి డ్రోన్ ప్రవేశంచగలు గుతుందని, వ్యవసాయ, పారిశ్రామిక, నిర్మాణరంగం, ఎంటర్టైన్మెంట్, పబ్లిక్ సేఫ్టీ, జాతీయ విపత్తులు, స్ప్రేయింగ్ కెమికల్స్, సీడ్ బ్రాడ్కాస్టింగ్ రంగాల్లో విస్తరించినదని వివరించారు. కళాశాల మైదానంలో డ్రోన్ పనితీరును



చూపించారు. కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఏ.ఆర్ సత్యవతి, సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్ రెడ్డి, అనిల్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నరు.

# తడిసిన వరి, మొక్కజోన్న, మిర్చి పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కోనుగోలు చేయాలి

## ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహా య కార్యదర్శి. బజ్జూరి వెంకటరామిరెడ్డి డిమాండ్

**కూసుమంచి, ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) ఆద్వర్యంలో గురువారం ప్రతినిధి బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఈసందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు రైతులను కుదిపేస్తూన్నాయని ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నిటపాలయిదని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే తడిసిన వరి, మొక్కజోన్న, మిర్చి పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, నష్టపోయిన వరికి 35 మెయిలు ,మొక్కజోన్న కి 25వేయిలు, మిర్చి కి50వేలు నష్టపరిహారం ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు లో అవకతవకలు జరగకుండా చూడాలని,తారంపేరుతో,తేమ పేరుతో 5నుండి10 కేజీలు కట్ చేయాలని మిల్లర్లు చూస్తూన్నారని ఇప్పటికే రైతుల నుంచి తమ దృష్టికి వచ్చిందని



అన్నారు.కొనుగొలు కేంద్రాల్లో రైతుల నుంచి తమ దృష్టికి వచ్చిన విషయాలను కూసుమంచి తహాశీల్దార్ కరుణశ్రీ గారికి వినతిపత్రం అందజేశారు.ఈకార్యాక్రమంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ సురేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ.వెంకన్న ఎఐకెఎంఎస్ మండల అద్యక్ష,కార్యదర్శి లు మాతంగి రామస్వామి,చేరుకుపల్లి వీరయ్య నాయకులు చేపల రామయ్య, బత్తుల ఉప్పయ్య,నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. గురువారం ఇంచార్జి కలెక్టర్, ముదిగొండ మండల ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు. ముదిగొండ మండలంలో ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం క్రింద ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసి, ఎంబీసీ అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా 3280 దరఖాస్తులు, ఆఫ్ లైన్ ద్వారా 1955 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు మొత్తం 1243 దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేసామని ఎంపీడీఓ శ్రీధర్ స్వామి ఇంచార్జీ కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువు లోగా మిగిలిన దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా యువతకు ఉపాధి దొరికేలా యూనిట్ల ఏర్పాటు జరగాలని, ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉండాలని అన్నారు. లాభసాటి యూనిట్లను గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకే రకమైన యూనిట్లు అధికంగా గ్రౌండ్ కాకుండా జాగ్రత్త వహించాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అర్హులను ఎంపిక చేసిన తర్వాత వారికి అవసరమైన శిక్షణ అందించిన తర్వాత యూనిట్ గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. మనం తిరస్కరించే దరఖాస్తుకు గల కారణాలను సైతం తెలియజేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. మండల తహసిల్దార్ సునీత ఎలిజబెత్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మహిళ మెడలో గొలుసు చోరీ

**పెనుబల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలంలో 16వ తేదీ బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చైన్ స్నాచింగ్ పాల్పడ్డ దుండగులు. మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు రాణి తన భర్త సత్యంబాబుతో కలసి ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి శుభకార్యానికి వెళ్లి వస్తూ ఉండగా కొత్తలంకపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో వెనుక నుంచి ద్విచక్ర వాహనం (పల్సర్ బండి) పై ఇద్దరు వ్యక్తులు వచ్చి మెడలో నాలుగున్నర కాసులు బంగారు నాన్తాడు లాక్కొని వెళ్లారు. దుండగులు లంకపల్లి నుండి పల్లెవాడ వేంసూరు మండలంలోకి వెళ్ళినట్లు చూసిన వారు చెబుతున్నారు. ఘటన జరిగిన సమయంలో పోట్రు రాణి మెడలో చంద్రహారం, నాన్తాడు ఉన్నాయి అయితే చంద్రహారాన్ని గట్టిగా పట్టుకోవడంతో ఒక్క నాన్తాడు మాత్రమే దుండగులు చేతికి చిక్కిందని రాణి వివరించారు.





# విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సమావేశం

## సూపరిండెంట్ ఇనుగుర్తి శ్రీనివాసచారి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గురువారం ఖమ్మం విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయము నందు హెచ్ టి విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఇనుగుర్తి శ్రీనివాసా చారి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ హెచ్. టి విద్యుత్ వినియోగదారుల సమావేశంలో సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ స్కీమ్ 2025-2026 వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది. హెచ్ టి విద్యుత్ వినియోగదారులకు సమస్యలు ఏమైనా ఉన్నచో అనగా లోడ్ డిరేషన్, లోడ్ %వఅష్ట్రుఅఎవఎవత్%, డిస్మాటంటిలింగ్ ఆఫ్ సర్వీసెస్, కన్వర్షన్ ఫ్రం హెచ్టి టు ఎల్టి లో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ఈ-మెయిల్ ద్వారా గాని రాతపూర్వకంగా గాని మా కార్యాలయమునకు తెలియజేయునచో అట్టి సమస్యలపై వెంటనే స్పందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ యుగంధర్, జనరల్ సెక్రటరీ గోపాల్ రావు , ట్రెజరర్ పరమేశ్వర్ రెడ్డి , జిల్లా వ్యాప్తంగా ఉన్న పారిశ్రామికదారులు మరియు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ , డి ఈ లు నాగేశ్వరరావు,రామారావు, రాములు, ఏడీలు పాల్గొన్నారూ. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# ఏఐకెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాగం

## జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గోవిందరావు, మందడపు రాణి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** అఖిల భారత కిసాన్ సంఘ్ (ఏఐకెఎస్) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఖమ్మం జిల్లాకు చెందిన బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. ఏఐకెఎస్ 30వ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో ఈనెల 15 నుండి 17 వరకు జరిగాయి. చివరి రోజున నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 36 - మందితో జాతీయ కార్యవర్గం 115 మందితో జాతీయ కౌన్సిల్ను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ కార్యవర్గ సభ్యునిగా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం ముటాపురంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి దశ నుంచి వామపక్ష ఉద్యమంలో పనిచేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన హేమంతరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయ రంగ పరిరక్షణ లక్ష్యంగా ఏఐకెఎస్ ఆధ్వర్యంలో రైతాంగ ఉద్యమాలు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. పాలకుల రైతాంగ వ్యతిరేక విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా, ఏఐకెఎస్ ఖమ్మంజిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, మందడపు రాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఎన్నికయ్యారు.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి

(మొదటి పేజీ తరువాయి )

అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్ప కుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓట మలు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పార్లమెంట్‌లో తెలంగాణ బిడ్డగా లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వాడినని ఆయన గుర్తు చేశారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న%శీ% బ్రహ్మయ్య, వేముల వీరయ్య గారు, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలేరు కదం తొక్కాలే.. రంగల్ దద్దరిల్లాలే..!

(మొదటి పేజీ తరువాయి )

సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్‌ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీలో అత్యుత్సాహం ప్రదర్శించి, అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి.. కేసులు పెట్టి నిర్భంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి కమిటీల నియామకం జరపబోతోందని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయ డంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా, ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశం చేశారు. సభలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూధన్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మా జీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు, మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, మాజీ ఎంపీపీలు బెల్లం ఉమా, ఆలు దాసు ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ వరప్రసాద్, కొండ బాల వెంకటేశ్వర్లు, కోప్పుల మధుసూదన్ రెడ్డి, తాత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం సైబర్ పోలీస్ క్రైమ్ ఆధ్వర్యంలో ఇద్దరు సైబర్ నేరస్థల అరెస్టు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** గురువారం ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ చే ఇద్దరు సైబర్ నేరస్తుల అరెస్ట్ నెరస్తుల వివరములు పసులాది మల్లేష్ గౌడ్ తండ్రి: రాములు గౌడ్, వయస్సు: 32 సవత్సరములు, వృత్తి: వాటర్ ప్లాంట్ యజమాని, నివాసం: కొజ్జగూడెం గ్రామం, శంకరపల్లె మండలం,రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. గద్దె రాజు తండ్రి: చంద్రయ్య, వయస్సు: 39 సవత్సరములు, వృత్తి: రియల్ ఎస్టేట్, నివాసం: హనుమాన్ నగర్, శంకరపల్లె గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. నేరం యొక్క వివరములు: తేది: 22.03.2025 న పిర్యాది యొక్క పిటిషన్ పైన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, 5.10/2024 U/s 61(2), 318(4) BNS-2023 & Sec.66 (D) of I.T. Act-2008. ముద్దాయిలయిన పసులాది మల్లేష్ గౌడ్, గద్దె రాజు మరియు ఇంకా కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి బాదితుని అక్కౌంట్స్ నుంచి అతనికి మరియు అతని కుటుంబ సబ్యులకు తెలియకుండా మొత్తం Rs.11,49,000/- లను దోచుకొన్నారు. అట్టి దోచుకొన్న డబ్బులను ముద్దాయిలు వారి యొక్క బ్యాంక్ అకౌంటు లకు పంపుకున్నారు. విచారణ లో పసులాది మల్లేష్ గౌడ్ బ్యాంక్ అకౌంటు నకు బాదితుని డబ్బులు జమ అయినట్టు రుజువు కావటంతో, పసులాది మల్లేష్ అడ్రసు తెలుసుకొని అతనిని ఈరోజు అరెస్ట్ చేయగా అతను, గద్దె రాజు, కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి ఇట్టి నేరం చేశారని ఒప్పుకొనగా. ఈరోజు పసులాది మల్లేష్ గౌడ్,గద్దె రాజు లను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరుచనైనది. ఇట్టి విచారణ లో పసులాది మల్లేష్ గౌడ్ యొక్క అకౌంటు మీద ఇంకా మరో కేసు మరియు గద్దె రాజు మీద ఇంకా నాలుగు



కేసులు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ నందు నమోదు అయినట్లు తెలిసింది. అరెస్ట్ అట్టి కేసును ఛేదించటానికి సైబర్ క్రైమ్ ఖమ్మం పోలీస్ వారు అహర్నిశలు శ్రమించి, గురువారం నమ్మదగ్గ సమాచారంతో శంకరపల్లె, రంగారెడ్డి జిల్లా నందు నేరస్థులు అయిన పసులాది మల్లేష్ గౌడ్, గద్దె రాజు లను అరెస్ట్ చేసి కేసుకు సంబందించిన సాక్ష్యాధారాలను సేకరించి అట్టి కేసుకు సంబందించిన కేసు ప్రాపర్టీ ని సీజ్ చేసి. ఇరువురిని అక్కడి నుంచి ఖమ్మం తీసుకవచ్చి ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టు నందు హాజరుపరుచనైనది. ఇట్టి కేసుని ఛేదించడంలో ముఖ్య పాత్ర వహించిన అధికారులు, సైబర్ క్రైమ్ డిఎస్పి. సిహెచ్ .ఆర్.వి. ఫనీందర్ ఆధ్వర్యంలో జి.రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎం విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వై.వి .కృష్ణ రావు, కానిస్టేబుల్, టీ. కిషన్ రావు, ఎం.నాగేశ్వర రావు, కానిస్టేబుల్, సిబ్బంది ని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ అభినదించినారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** స్థానిక ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య, ప్రకృతి ప్రియులు,పర్యావరణ పరిరక్షణకు ఎనలేని కృషి చేసిన మహనీయులు. కోటి మొక్కలు నాటి పచ్చదనం వ్యాప్తికి పాటుపడ్డారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదం ద్వారా ప్రతి ఒక్కరికి పర్యావరణం పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు అని వన జీవి గురించి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, రూరల్ నాయకులు మద్దెల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మండల ప్రజల మన్ననలు పొందిన ఎస్సై కూచిపూడి జగదీష్




**తిరుమలాయపాలెం, 17 ఏప్రిల్, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మం డల ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, శాంతి భద్రతల పట్ల ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహిస్తూ, ఎన్నో కేసులను సమగ్రవంతంగా ఎదుర్కొంటూ మండల ప్రజల మన్ననలు పొందిన ఎస్సై కూచిపూడి జగదీష్ జన్మదిన సందర్భంగా పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి నవీన్%ళి% బోస్%రి%, ఆంధ్రప్రభ రిపోర్టర్ బోడ పట్ల సతీష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియపరిచినారు, కేక్ కట్ చేసి, శాలువ తో సన్మానించడం జరిగింది, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో సిబ్బంది హరికృష్ణ, కిషన్, వీరస్వామి, నరసింహారెడ్డి, ఉప్పలయ్య, ఉపేందర్, సౌజన్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై, చెత్త వేస్తే జరిమన

### మున్సిపల్ అధికారులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ ముందర చెత్త వేసినందుకు గాను మున్సిపల్ అధికారులు 3000 జరిమానా విధించారు. జూబ్లీ క్లబ్ రోడ్లో పండ్ల వ్యాపారి రోడ్డు మీద పెట్టి పండ్లు అమ్ముతున్నందున వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బంది కలగడం వలన ట్రాఫిక్ కి అంతరాయం అవుతుంది. అందువలన కలగడంతో మున్సిపల్ అధికారులు పండ్ల వ్యాపారికి 1000 జరిమానా విధించారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది కలుగజేసే కార్యక్రమాలను ఉద్దేశించి రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్త వేసిన పండ్లు పెట్టి అమ్మకాలు అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ అధికారులు తెలియజేశారు.



# అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఎం జిల్లా నాయకులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా నష్టపోయిన మొక్కజొన్న తోటలను పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, మన్నెపల్లి సుబ్బారావు, తిరుమలాయపాలెం మండలం లో అకాల వర్షానికి నష్టపోయిన రైతులను తెలంగాణ రైతు సంఘం బృందం పంటలను పరిశీలించి రైతుల ఓదార్చారు పిండిప్రోలు గ్రామంలో మొక్కజొన్న రైతుల చేతికొచ్చిన పంట మొత్తం భూమి నేలకు ఒరిగిపోవడం వల్ల రైతులు నష్టపోవాల్సి వచ్చిందని,



తాత సత్యనారాయణ అనే రైతు మొక్కజొన్న తోటను పరిశీలించారు ఈ యొక్క సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ అకాల వర్షం వల్ల కళ్లాల్లో మిర్చి, రైతుల చేతికొచ్చిన వరి పంట, అట్లాగే మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టపడి చేతికొచ్చే టైం కి ఇట్లా నష్టపోటం దారుణమని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులను అంచనా వేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, మన్నెపల్లి సుబ్బారావు, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తుళ్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, అంగిరేకుల నరసయ్య, పద్మనాభుల సుధాకర్ రావు, వర్షపొంగ వీరన్న, దాసరి మహేందర్, దొండేటి నిర్మలావు, పప్పుల ఉపేందర్, దొడ్డ లింగస్వామి, పాపిట్ల సత్యనారాయణ ఏపూరి వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో మౌలిక సౌకర్యాలు కల్పనకై కదం తొక్కుదాం

## ఏప్రిల్ 27న గిరిజన సదస్సును జయప్రదం చేయాలి

## సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** గిరిజన తండాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఈనెల 23న జరిగే కూసుమంచి మండల కేంద్రంలో గిరిజన సదస్సును జయప్రదం చేయండి. సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సమావేశం తుళ్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొని ప్రసంగించారు. బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో మొత్తం తండాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలో తండాలలో సొంత గ్రామపంచాయతీ భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని మౌలిక సౌకర్యాలు కల్పించాలని, తండాలలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని, సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారని, అధికారులు




స్పందించి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండాకాలం గిరిజన తండాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు యొక్క కార్యక్రమంలో సిపిఎం డివిజన కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, పద్మనాభుల సుధాకర్ రావు, పెగినాటి మంగతాయి, దాసరి మహేందర్, బింగి రమేష్, వర్షపొంగు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ సలహా సంఘం సమావేశానికి ఎంపీ వద్దిరాజు హాజరు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు.అయితే,ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ,పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని ముున్ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మారుమూల ఏజెన్సీ,కొండ ప్రాంతాలకు వారికి కూడా సేవలను విస్తరించాల్సి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు,ఉద్యోగులు,క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత




కృషి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు.ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సమావేశం అనంతరం అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు,జ్ఞాపికను బహూకరించారు.

# పౌష్టికాహారం ప్రాముఖ్యత

**కల్లూరు, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి) :** చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని చంద్రుపట్ల ఒకటవ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తినాలని సూచించారు.చిరుధాన్యాలు ఆవశ్యకత గురించి తెలియజేశారు.పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.లోప పోషణ లేకుండా చూడాలని పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు.అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే ఆరోగ్య లక్ష్మి భోజనం క్రమం తప్పకుండా తల్లులు పిల్లలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్స్ జ్యోతి,పద్మ ,యశోద,మంగామని కృష్ణవేణి ,లక్ష్మి ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ మంత్రులు మహమూద్ అలీ, డాక్టర్ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,అనిల్ జాదవ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా "ఆరోహన్" టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి )** ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చుని పేర్కొన్నారు. 'కల్చరల్' తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మాబ్లతో పాటు ట్రేజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్ట్కు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలహలం మధ్య నృత్యాలతో ఆహ్వారం పలికారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.